# దేవునితో నిత్యత్వాన్ని గడప గలమని మీకు కచ్ఛితంగా ఎలా తెలుస్తుంది? - కార్యక్రమం 2.

**అనౌన్సర్:** ఈ రోజు the John Ankerberg Show లో తరచుగా అడగబడే ముఖ్య మతపరమైన ప్రశ్న: దేవునితో నిత్యత్వాన్ని గడప గలమని మీకు కచ్ఛితంగా ఎలా తెలుస్తుంది? అనే దానిని చర్చించనై యున్నాము.

**డా. ఎర్విన్ లట్జర్. :** చనిపోయిన ఒక నిమిషం తర్వాత మీరు క్రీస్తు యొక్కయూ, పరలోకం యొక్కయూ సౌందర్యాన్నీ, మహిమనూ చూడాలి. లేదా మరొక దాన్ని దేనినో చూస్తారు, అదేమిటనేది మీరు నేడు ఊహించుకోలేరు. దాన్ని గురించి మీరు ఆలోచించినప్పుడు మన మనస్సులో ఉదయించే ముఖ్యమైన ప్రశ్న: "నేను నిత్యత్వాన్ని ఎక్కడ గడుపుతాను?".

**అనౌన్సర్:** ఈ ప్రశ్నలకు జవాబిచ్చేందుకు మన కార్యక్రమములో Dr. Erwin Lutzer యున్నారు. వీరు Chicago, Illinois లోని మూడి మెమోరియల్ సంఘములో సీనియర్ పాస్టరుగా పరిచర్య చేస్తున్నారు.

ఈ యన ప్రశ్నలకు జవాబిస్తారు:

మొదట తాము క్రైస్తవులమని చెప్పుకొని ఆ తరువాత జీవితంలో క్రీస్తుపై విశ్వాసాన్ని వదిలివేసిన వారిని గురించి బైబిలు యేమని చెబుతున్నది?

తన పాపాలను ఒప్పుకోకుండా క్రైస్తవుడు మరణిస్తే, దేవుడు అతనికోసం చేసిన క్రియ మొత్తం రద్దవుతుందా?.

ఈరోజు రేపు నిరంతరం, మనం రాక్షనలోనే ఉన్నామని మనకు కచ్ఛితంగా ఎలా తెలుస్తుంది?

John Ankerberg Showలో ఈ ప్రత్యేక కార్యక్రమానికి మిమ్ము̈ను ఆహ్వానిస్తున్నాం.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : దేవునితో నిత్యత్వాన్ని గడుపుతామని మనకు ఎలా తెలుస్తుందనే చర్చిస్తున్నాం. ఇంతేకంటే ముఖ్యమైన సంగతి మరొకటి ఉన్నదా? మీరు దీన్ని తెలుసుకోవాలి. మనం తెలుసుకోలేమని తలుస్తున్నారు. బైబిలు తెలుసుకోవచ్చు నంతున్నందున, ఎలా తెలుసుకోవచ్చునో చెప్పబోతున్నాను. నిజానికి మన అంశం కృప ఎందుకు అద్భుతమైనది.

మనదరికి తెలిసిన ఎఫేస్సి 2:8, "విశావాసం ద్వారా కృప చేత రక్షింప బడ్డారు. ఇది మీ వలన కలుగలేదు. దేవుని వరమే. ఎవడును అతిశయ పడ వీలు లేదు". ఐతే ఈ మాటలలోని లోతును మనం అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నాను. నా ప్రియ మిత్రుడు Dr. Erwin Lutzer, మూడి మెమోరియల్ సంఘములో పాస్టరు ఇక్కడ ఉన్నాడు. ఈయన వ్రాసిన అద్భుత గ్రంధంలోని సంగతుల్ని మనం ఇక్కడ చర్చించ బోతున్నాము. దేవుని వాక్యంలోని ఈ సత్యాలను మీతో పంచుకుని, కృప అనగా నిజంగా ఏమిటనే అంశాన్ని మీరు తెలుసుకుని సంతోషించడానికి సహాయ పదాలని మేము ఆశిస్తున్నాము.

డా. ఎర్విన్ లట్జర్. : "Amazing Grace" అనే పాట అందరికీ తెలుసు కాని అదే సందర్భాన్ని గురించి వ్రాయబడిందో చాలా మందికి తెలికి పోవచ్చు. మొదటిగా John Newton ఘోర పాపి. తానప్పటి వరకు చేయని ఏదైనా పాపాన్ని గురించి తెలిపిన వారికి బహుమతిని ఇస్తానని కూడా అతడు చెప్పాడు. అలంటి వ్యక్తి. 1748 లో సముద్రములో ఓడలో ప్రయాణిస్తున్నాడు. తుఫానుతో సముద్రం పొంగుతున్నది. అలలతో ఓడ కొట్టుకుంటున్నది. ఓడ మునిగి పోతుందని అందరూ గుర్తించారు Newton ఓడ కెప్టెనుతో దేవుడు కరునించక

పోతే మనం మునిగి పోవాల్సిందే నన్నాడు. ఇక్కడ ఎంతో క్రూరుడు, దుర్మార్గుడు, తాగుబోతు, బానిస వ్యాపారి అయినా యితడు దేవుని కృప లేకుంటే మనం చనిపోతామని చెప్పడం చూసి కెప్టన్ ఎంతో విస్తుపోయాడు.

అందరూ, ఓడ మునిగి పోకుండా దాన్లోని నీటిని పంపులతో  వేస్తున్నారు. Newton వద్ద తల్లి ఇచ్చిన బైబిలు ఉన్నది. ఇక్కడి పరిస్తితి చూడండి, సామెతల గ్రంధంలోని వచనాలను యితడు చదువుతున్నాడు, ఆ భాగం "నా గద్దింపును విని తిరుగుడి, నా ఆత్మను మీమీద కుమ్మరించెదను, నా ఉపదెసమును తెలిపెదను నేను పిలిచి నప్పుడు మీరు వినక పోయినందున నేను చేయి చాపగా యవేరును లక్ష్య పెట్టనందున నా బోధను మీరు త్రోసివేసి, నా గద్దింపుకు లోబడక పోయినందున, మీకు అపాయము కలుగగా నేను నవ్వెదను. మీరు భయపడి నప్పుడు అపహాస్యము చేసెదను. భయము మీమీడికి తుఫాను వాలే వచ్చినప్పుడు, మీకు అపాయము కలిగినప్పుడు నేను నవ్వెదను". (సామెతలు 1:23-27). యితడు భయపడుతున్నాడు,

డా. జాన్ ఆంకర్ బర్గ్:  : ఆ వాక్యం అతన్ని కొట్టినట్టుగా అనిపించింది.

డా. ఎర్విన్ లట్జేర్. :  ఔను, భయంతో వణికి పోయాడు. ఇక్కడ మనం ఊహించినట్లుగానే, తుఫాను పొంగు తగ్గి, ప్రజలు బ్రతికిపోయారు. ఐతే Newton బైబిలును చదువుతున్నాడు. నేను వ్రాసిన పుస్తకం లోంచి అతడి మాటల్ని చదివి వినిపించనా?

"నా దైవ దూషణను, నా పాపాలను శిక్షించే దేవునికీ నాకు మధ్య ఎవరో ఒకరు అడ్డుగా నిల్చోవాలి. నా పాపాల్ని తుడిచివేసే మహోన్నత రక్షకుడు నా వద్దకు రావాలి. నా రక్షణ కోసం క్రీస్తు నా శిక్షను భారించాడనే సంగతిని గుర్తించాను" అన్నాడు. ఎంతో మహోన్నతముగా "అద్భుతమన కృప, నా వంటి పాపిని రక్షించిన ఆ పలుకు యెంత మదురమని" అని వ్రాసాడు.

ఇప్పటికీ, జాస్, పలువురికి ఈ కృప యెంత అద్భుతమైనదో సరిగా అర్ధం కావడంలేదు. Chicago లో ఒక పత్రికా విలేఖరి తన పత్రికలో వ్రాసిన మాటలు నాకు గుర్తున్నాయి. నా ఆత్మీయ ఒక రోజున చర్య తీసుకుంటాను. దానిలోని భావం "నేనిప్పుడు క్రుపలో లేను ఒక వేల అవసరం వస్తే ఏదైనా చర్య తీసుకుంటాను".

ఇక్కడ నిజమేమిటంటే, జాస్, ఇతడికి రక్షణ గురించి ఇంకా సరిగా తెలియదు. క్రుపను గురించి సరిగా అర్ధం చేసుకోలేదు. ఎందుకంటే మనమెంత తీవ్ర చర్యలు తీసుకున్నప్పటికీ, మన పరిస్తితిని యెంత మాత్రం మార్చలేము. క్రుపను ఎలాగైనా పొందవచ్చని తలుస్తున్నంతకాలం, సరిగా అర్ధం చేసుకోలేదన్న మాట, క్రుపను ఉచిత వరంగా దేవుడు ఇస్తున్నాడు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది, దీంతో పాటు మరో మరో సంగతిని కూడా చెప్పండి. కృప మనకు అవసరమని పలువురు ప్రజలు చెప్తుంటారు. కృప కార్యక్రమాన్ని నడిపిస్తారు. ఐతే కృప కార్యక్రమంలో ఒక భాగం దేవుని కృప, మరో భాగం వారి క్రియలు. ఇదంతా వారికి అర్ధం అవదు.

డా. ఎర్విన్ లట్జెర్. : లేదు, అర్ధం కాదు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : కారణం చెప్పండి, ప్రజలు దీనికి అభ్యంతరం చెబుతారు.

డా. ఎర్విన్ లట్జెర్. : కృప మనకు సహాయ పడుతుందని పలువురు ప్రజలు తలుస్తారు. ఐతే మనకు సహాయం అక్కర లేదు, పునరుత్థానం కావాలి. చూడండీ, ఎఫేసీ 2, క్రీస్తు వద్దకు రాకమునుపే అతిక్రమములలో పాపములలో చచ్చిన వారమై యున్నామంటున్నది. మీరు సమాధుల తోటలో నుండి నడుస్తూ ఇలా ఆలొచించారనుకోండి. "ఇక్కడ సమాధులలోని శవాలన్నీ ప్రాణాలతో వస్తే ఎంతో బాగుంటుంది

కదా! లేచేందుకు శవాలకు నేను కొంచెం సహాయ పడాలి. లేదు, సహాయం అవసరం. దేవుని వద్దనుండి వాటికొక గొప్ప అద్భుతం కావాలి. శవాలు సహాయాన్ని అందుకోలేవు". క్రీస్తు లేకుంటే మన స్థితి కూడా అంతే. నిజానికి, పౌలు ఈ అంశాన్ని స్పష్టంగా చెప్పాడు. "మీ అపరాధముల చేత మీరు చచ్చిన వారి యుండగా .... మీరు వాటిని చేయు వాయుమండల సంబంధమైన అధిపతిని.... అనుసరించి ప్రపంచ ధర్మము చొప్పున నడుచు కొంటిరి" (ఎఫేసీ 2:1-2). సాతానుచే మోసగించబడినామని చెప్తున్నాడు. మనకది తెలియదు. మోసం జరిగింది. శరీరాశల ప్రకారం నడుచుకుంటున్నందున దైవోగ్రతకు పాత్రుల మయ్యమన్నాడు. ఇదే మన పరిస్థితి. ఇలాంటి పరిస్తితిలోని ప్రజలకు మన మేలా సహాయ పడగలం? ఐతే వీరు పాపం వలన చచ్చిన వారై యున్నంత మాత్రాన, Colorado లో స్కీయింగుకు వీరు అనర్హులని తలంచ కూడదు. పచారీ కొట్టుకూ, సంగీత కచేరీకీ వెళ్ళకూడదనీ, వారు ఆనందంగా ఈ ప్రోగ్రాంను చూడకూడదనీ అనుకో కూడదు. వారు ఇవన్నీ చేయొచ్చు. వారు చేయలేని దేమిటంటే జీవాన్ని మాత్రం సంపాదించుకోలేరు. దాన్ని దేవుడే యివ్వాలి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : చూడండి క్రుపను గూర్చి వివిధ వ్యాఖ్యానాలున్నాయి. కృపతో పాటు ఆచారాల్నీ పాటించా లంటున్నారు. దేవుని కృపతో పాటు కొన్ని సత్కార్యాలను చేస్తేనే ప్రజలు పరలోకం చేరగలరని చెప్తున్నారు. సంఘ పెద్దలుకానీ, మతాచారాలా బృందంకానీ ఈ సంగతాలు చెప్పి వారిని నమిస్తున్నారు. ఇంట మాత్రమే కాకుండా, కొందరు "నేనిక చర్చికి వెళ్ళడం మానేస్తాను ఐతే సత్కార్యాలు చేస్తూనే ఉంటాను, వీలైనంతగా మంచి పనులనే చేస్తుంటాను, ఈ విషయంలో చాలా నిజాయితీగా ఉంటాను, అందరూ పరిపూర్ణులు కారని తెలుసు. నేను చేయలేని పనులలో దేవుని కృప అవసరమౌతుంది. ఆయన ప్రయత్నించ మంటున్నాడు ప్రయత్నిస్తాను గనుక విజయం పొందగలను"అంటున్నారు.

డా. ఎర్విన్ లట్జేర్. : జాన్, మీరు చెప్పిన ఈ పద్ధతులను నమ్ముతున్న ప్రజలు, వారికి ఏది అవసరమనే సంగతిని గుర్తించడం లేదు. వారికి క్రుపను గురించిన బైబిలు అవగాహన కూడా లేదనే అంశాన్ని మీరు గుర్తించాలి. ఆచారాల్ని గురించి నేనొక సంగతిని చెబుతున్నాను. ప్రభువు రాత్రి భోజనాన్ని, బాప్తీస్మాలను ప్రారంభించాడు. వీటి వీటి వలన మనకు కృప దొరుకుతుందని కొందరు ప్రజలు నమ్ముతున్నారు. ఐతే, దేవునితో మన నడక దేవుని హస్తాల్లోనే ఉన్నదని, మనిషి హస్తాల్లోకాని, పాష్టరు హస్తాల్లోకానీ లేదని బైబిలు చెప్తున్నది. దేవుడు మనిషి హృదయంలో నేరుగా చేస్తాడు. ఇలాంటి వన్నీ యేసు క్రీస్తు ప్రారంభించిన ఆచారాలు, రక్షణ సంపాదించుకోడానికి, వీటి వలన మరింతగా మెరుగు పడి కొంతకాలానికి పరలోకానికి వెళ్ళగలమని ఆశపడ కూడదు.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మీరు సరిగ్గా అసలు సంగతి చెప్పారు. ప్రజలు "చూడండి Erwin, క్రుపను గురించి మీ అభిప్రాయం నా అభిప్రాయం కంటే వేరుగా ఉన్నదని అనుకుంటున్నాను. మీ అభిప్రాయం సరిగా తెలియడంలేదు. చూడండి మీరు మూడి మెమోరియల్ చర్చికి పాష్టరు నేను మిమ్ములను ఒక ప్రశ్న అడుగుతున్నాను, కృపను గురించి బైబిలులో ఉన్నదని మీరు చెప్తున్న నిర్వచనం- ఇంతవరకూ చర్చించ బడని కృపను గురించిన నిర్వచనాన్ని చెప్పండి. ఇతరులవన్నీ తప్పులేనని మీరంటున్నారు. కనుక కృప అనగా ఏమిటో మీరే చెప్పండి" అంటున్నారు.

డా. ఎర్విన్ లట్జేర్. : బైబిలు వచనం చూపిస్తాను. ఎఫేసీ 2:1"పాపముల చేత చచ్చిన వారై యుండగా". తర్వాత ఐతే, అన్నాడు. స్వభావ సిద్ధంగా దైవోగ్రతకు పాత్రులము. 4-5 వచనాలు. ఐతే, దేవుడు కరుణా సంపన్నుడై యుండి, తన కరుణ వలన మనం పాపములతో చచ్చిన వారమై యున్నప్పుడు క్రీస్తుతో మనలను బ్రతికించెను. కృప చేత మీరు రక్షింపబడి యున్నారు.

నేనిక్కడ చెబుతున్న అంశం ఇది జాస్. కకృపను దేవుడు ఉచితంగా ఇస్తున్నాడు. ఐతే అనర్హులమైన మనం ఈ కృప వలన మంచి వారముగా మారిపోము, అది మన సత్క్రియలను పెంచదు. రక్షణ విషయంలోకి వస్తే కృప అనేది పూర్తిగా దేవుని పని. యేసు క్రీస్తు లాజరు సమాధి వద్ద నిల్చుని "ఇదిగో చూడు లాజరూ! నువ్వీ పనిచేస్తే, నేను మిగతా పని చేస్తాను. నువ్వు చేతిని ఆడిస్తే నేను మిగతా పని చేస్తాను" అనలేదు. క్రీస్తే సమస్తం చేశాడు. రక్షణ సమస్తం దేవునిదని బైబిలన్నది. ఐతే, దీన్ని కొందరు "ఔను, నేను దీన్ని నమ్మాలి" అంటున్నారని నాకు తెలుసు జాస్. అది నిజం. ఐతే నమ్మకం కూడా దేవుడిచ్చినదే. కనుక దీన్ని చూస్తున్న కొందరు నమ్మాలని తలుస్తున్నట్లయితే చాలా సంతోషం. వారు నమ్మాలని మేము ప్రార్థన చేస్తాము. ఐతే దీన్ని దేవుడు చెయ్యాలని వారు గ్రహించాలి. మరి మన పని? మన వంతుగా ఏమీ చెయ్యమా? ఔను, చేస్తాం. మన పాపాల్ని ఇచ్చేస్తాం. ఐతే బల్ల వద్దకు వచ్చినప్పుడు, మన అవసరాన్ని తప్పా మరేమీ తీర్చుకోము. కృప అనగా మెరుగు పడడానికి రావడం కాదు, కృప అనగా మెరుగు పొడేందుకు రావడం కాదు, అద్భుతం కోసం రావాలి. కృప అనగా కొంచం సహాయం దొరికితే ఎంతో బాగుంటుంది అని నేను ఆశిస్తూ రావడం కాదు నేను రక్షింప బడాలి అని రావడం. అందుకే దేవుని కృప ఇంత అద్భుతమైనది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇప్పుడు చిన్న విరామం తీసుకుని ఆ తర్వాత తిరిగి వచ్చి, కృప అనేది దేవుడు మనకు ఇస్తున్న వరం అనీ, ఆయనే సిద్ధపరచి, దానిని ఆయనే స్వయంగా కొనుగోలు చేసి మీకు అందజేస్తున్నాడని, దాన్ని అందుకోవాలనే అంశాన్ని గురించి చర్చిద్దాం. దేవుడు చేసిన పనిని అర్థం చేసుకోవడం అద్భుతం. ఆయన ఏమి ఇవ్వబోతున్నాడనే అంశాన్ని, ప్రజలు దాన్ని ఎలా అందుకోవాలనే అంశాన్ని చర్చిద్దాం. చూస్తూనే ఉండండి వెంటనే వచ్చేస్తాం.

*****

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మేము మరలా వచ్చాము. ఇక్కడ మనము Dr. Erwin Lutzer తో దేవునితో మనం నిత్య కాలాన్ని గడుపుతామని కచ్చితంగా ఎలా తెలుస్తుందనే అంశాన్ని గురించి చర్చిస్తున్నాం. మనకు కచ్చితంగా తెలియాలి, ఔనా? ఔను. కృప అనగా ఏమిటని చర్చించాలి. ఔను కృప ఉచితం కృప అనగా ఉచితంగా దేవుడు అందిస్తున్న వరం. ఐతే దువుడు దీనికి అధిక వేల చెల్లించాడు అనేక కోణాలతో ఉన్న ఈ అంశం మనల్ని బలంగా తాకుతుంది. దీని ద్వారా కృపను గురించి చెప్పండి.

డా. ఎర్విన్ లట్జెర్. : మంచిది. ఒక మిషనరీ మరొక హిందువుతో స్నేహం చేశాడు. దీనికి కారణమేమిటంటే, ఒకరిని ఒకరం గౌరవించు కోవడమే కాకుండా రక్షణ ఉచిత వరమని ఆ మిషనరీ, హిందువుకు తెలియ జేయాలని ప్రయత్నిస్తున్నాడు. ఇదెందుకు ఉచిత వరమయ్యిందో నేను ఇక్కడ ఒక నిమిషం వివరిస్తాను. దీనిని మనం స్వశక్తితో సంపాదించుకోలేము. క్రీస్తు మొత్తం వేల చెల్లించాడు. ఐతే హిందువు దాన్ని నమ్మడంలేదు, ఎందుకంటే, సత్కార్యాలు చేస్తేనే రక్షణ వస్తుందని అతడు తలుస్తున్నాడు. మిషనరీ మరో ఊరికి వెళ్తున్నప్పుడు, ఎంతో విలువైన, అరుదైన ఒక ముత్యాన్ని బహూకరించాడు. హిందువు, "సముద్రంలోనుండి ఈ ముత్యాన్ని వెలుపలికి తెస్తూ నాకుమారుడు మరనించాడన్నాడు". మిషనరీ ఏంటో కృతజ్ఞతతో "మీకు చాలా కృగ్నతలు దీనికి డబ్బు చేల్లిస్తాను"అన్నాడు. నిజంగానే హిందువు నొచ్చుకున్నాడు "దీనికి మీరు వేల చేల్లిస్తారా? నాకుమారుని మరణానికి కారణమైన ఈ ముత్యానికి మీరు వేల కట్టగాలరా?".

అప్పుడా హిందువుకు అర్ధమయింది, యేసు మన కోసం సిలువపై చేసిన పనికి వేల చేల్లిన్చాలేము. యేసును మన కొరకు బాలి పశువుగా, మన పాపములను భారించునట్లు దేవుని కృప కొరకు, దేవుని ప్రేమకు వేల చెల్లించగలమా? ఈ అంశాన్ని గురించి దీని తర్వాత వచ్చే వారం కార్యక్రమములో మనము లోతుగా చర్చించా బోతున్నాము. దేవునికి తిరిగి చెల్లించ గలమా? అందువలన నిత్యకాలం మనం దేవునికి రుణ పది

ఉండాల్సిందే. అందుకనే పరలోకం స్థుతులతో నిండి ఉంటుందను కుంటున్నాను. మన మేన్నడూ ఈ లోకంలో చూడని సౌందర్యాన్ని అక్కడ చూడగలుగుతాము ఎందుకంటే మనం దేవుని కృప వలననే రక్షణను అందుకున్నాము.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : Erwin, కొందరు ప్రజలు దీనిని విని "నేను నా పొరుగు వానికన్నా మెరుగ్గా ఉన్నాను. ఔనా? ఇది ముఖ్యమైన అంశమే కదా? దీనిని ఈ అంశాన్ని నా ఖాతాలోకి వ్రాయాలి కదా?"అంటున్నారు.

డా. ఎర్విన్ లట్జేర్. : మొదటిగా, పొరిగింటి వ్యక్తి కనా తానూ మెరుగని యితడు చెప్పడం సంతోషంగా ఉన్నది. ఐతే దురదృష్టవశాత్తు, మనకు మనం తీర్పు తీర్చుకునే స్థితిలో మనంలేము. అంటే కాక పలువురు తాము మెరుగు పడుతున్నామనే తలుస్తుంటారు. ఎఫేస్సీ 2:1 ని మళ్ళీ చూద్దాం. క్రీస్తు లేకుంటే మనం అతిక్రమములలో చచ్చిన వారమే. ఇక్కడ రెండు శావాలున్నా యనుకోండి, ఒకడు చనిపోయి ఇరవై ఏళ్ళయ్యింది, మరొకడు మూడ్రోజుల క్రితమే పోయాడు. రెంటినీ వ్యత్యాసమున్నదా? బ్రతకాలంటే, ఇద్దరికీ ఒకేరక అద్భుతం జరగాలి.

వాస్తవ మేమిటంటే, మనందరం ఒకే పందెంలో ఉన్నాం. అతడిలా మనం చెప్పక పోవచ్చు. ఐతే మన మందరము పాపులమే. అతడికి దైవ క్షమాపణ అవసరం. నాకు అవసరం లేదని చెప్పలేము.

Aleksander Solzhenitsyn చాలా బాగా చెప్పాడు. ప్రపంచంలోని మంచి వారిని ఒక వైపూ చెడ్డ వారిని మరోవైపు వేరువేరుగా చేసి వారిని దూరం దూరంగా నిల్పో పెడితే బాగుంటుంది కదా అన్నాడు. ఐతే ఈ గీత చేద్దవారికీ మంచి వారికీ మధ్యలోంచి వేల్లదన్నాడు. ఈ గీత ఆ విధంగా వెళ్ళదు. మంచికీ, చెడుకూ మధ్యనున్న

గీత ప్రతీ మానవ హృదయంలో నుండి వెళ్తుందని చెప్పాడు. మీరు నేనూ, జాస్ మంచి వాళ్ళు కూడా తరచుగా చేస్తే దుర్మార్గులను చూసి పలుమార్లు ఆశ్చర్య పడ్డాము కదా!.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మీరు నిజం చెప్పారు, Erwin!. తాము మంచి వాళ్ళం గనుక ఈ కృప తమకు అవసర మనే ప్రజలతో మాట్లాడుతున్నాం. అంటే కాక, తాము చెడ్డ వాళ్ళమని పలువురు తలుస్తున్నారనే సంగతిని కూడా మనం గుర్తించు కోవాలి. వారు జీవితాల్ని పాడు చేసుకున్నారు. మనిషిని మార్చ గలిగిన శక్తి కృపకు ఉన్నదనే అంశాన్ని వివరించండి. మీ పుస్తకంలో మీ వద్దకు సలహా కోసం వచ్చిన యువ జంటను గురించి చక్కగా వ్రాశారు.

**డా. ఎర్విన్ లట్జర్. :** మంచిది, దీన్ని వివరిస్తాను మొదటిగా, క్రుపను అంగీకరించడానికి ఒప్పుకోని రెండు రకాలైన ప్రజలున్నారు. మొదటి రకం,వీరు వ్యభిచారం, మాదక ద్రవ్యాల విక్రయం వంటి సామాజికమైన వాటిలో అధిక పాపం చేసిన వారు. నేను ఘోర పాపం చేశాను దేవుడు కోపగించాడు, కృపను అంగీకరించలే నంటారు.

తాము మంచివాళ్ళు గనుక కృపను అంగీకరించాలేమనే మరో రకం ప్రజలు, స్వనీతి పరులు. వారు సమాజానికి గొప్ప సేవ చేశారు కదా ? పేదవారికి పలుమార్లు విరాళాల నిచ్చారు కదా? వారు నేరస్తుల పట్టికలో లేరు. వీరి కెందుకు కృప? నిజమేమిటంటే, ఈ రెండు వర్గాల వారికి కృప తప్పకుండా కావాలి. ఇద్దరూ కృపను అంగీకరించగలరు. అందుకే నేను- మరో సంగతి- యేసు జీవించిన కాలంలోని భక్తిపరుల కంటే, వేశ్యలే త్వరగా పరలోకం వెళ్తారని ఆయన చెప్పాడు. కారణం, కృప అవసరమని భక్తీ పరులు తలంచలేదు. (మత్తయి21:32) మాదకద్రవ్య వ్యాపారుల్ని, వేశ్యల్ని మెచ్చుకోవాలి, తాము రక్షణ పొందాలంటే కృప అవసరమని వారికి తెలుసు.

చూడండి, జాస్, ఒక రోజు చర్చిలో ఒక యువ దంపతులు నావద్దకు సలహా సంప్రదింపుల కోసం వచ్చారు. ఇది వారి కథ- వారు భార్యల్ని మార్చుకునే క్లబ్బులలో సభ్యులు, ఆమె భర్తను చర్చికి తీసుకు వచ్చింది, అతనికి

ఇష్టం లేదనుకుంటాను. అతడిని బలవంతంగా లాక్కుని వచ్చింది. చెల్లని నాణెం కానుకల పళ్ళెంలో ఎంతగా సంతోషిస్తుందో, అతడు కూడా అంతగా సంతోషిస్తున్నా డనిపించింది. ఐనా సరే వచ్చాడు, అతడి భార్య లాక్కుని వచ్చింది. ఆరాధన తర్వాత నాముందుకు వచ్చాడు. భార్యల్ని మార్చుకునే క్లబ్బును నమ్ముతున్నాను. నేను ఆ క్లబ్బులో సభ్యునిగా చేరానని చెప్పాడు. భార్య ఇటీవల క్రీస్తును అంగీకరించిందని నాకు తెలుసు. కనుక నేను, "క్రీస్తును రక్షకునిగా అంగీకరిస్తావా?" అన్నాను. జవాబును మర్చిపోలేను. అతడు, "నేను చేస్తున్న పనిని ఆపుచేస్తాననుకుంటే ఆపుచెయ్యలేనన్నాడు. దీనిలో నుండి తానూ బైటపడే వీలు లేదన్నాడు. అంటే, తానూ ఈ ఊబిలో లోతుగా కూరుకు పోయానని" చెప్తున్నాడు. అప్పుడు నేను " పాపివని ఒప్పుకోవడానికి సిద్ధమేనా? క్రీస్తును నీ రక్షకునిగా అంగీకరించాలని, దేవుడు నిన్ను అంగీకరించాలంటే, దేవుని కృప అవసరమని ఒప్పుకుంటావా" అన్నాను. ఒప్పుకుంటా నన్నాడు.

చేసేందుకు తటపటాయించే పనిని అప్పుడు చేశాను. కృప పైన జూదమాడాను అన్నాడు. క్రీస్తును నీ రక్షకునిగా అంగీకరించ మన్నాను. అన్నిటికన్నా ముఖ్యంగా మొదట, నీవు పాపివని గుర్తించాలి. స్వశక్తితో రక్షణను సంపాదించలేవు. నిస్సహాయుడవని దేవుని కృపను కోరుతూ, క్రీస్తు నీ పాపాన్ని భరించాడని తెలుసుకో, భార్యల్ని మార్చుకునే నీ క్లబ్బు గురించి తర్వాత ఆలోచిద్దాం.

అతడు క్రీస్తు నంగీకరించాడు. ఇతడి జీవితం నిజంగా మారిందా అని నేను ఆలోచించాను. రెండు వారాల తర్వాత అతడు నాతో మాట్లాడాలని కోరినప్పుడు, నాతో ఏం మాట్లాడతాడా? అనుకున్నాను. తానూ సువార్త సేవకు వెళ్లా మనుకుంటున్నందున, ఏ బైబిలు కాలేజీలో చదవితే మంచిదనే ప్రశ్నను మాత్రం అడిగాడు.

ఇక్కడ, కృపను గురించిన రెండు ముఖ్యమైన పాటాలున్నాయి. మొదటిది, కృప కావాలని కోరుకునే వారికి, వారి జీవిత విధానమేలాగున్నాసరే కృప తప్పక లభిస్తుంది. ఐతే రెండవ పాటమున్నది, ఒక సారి దైవ క్రుపను

పొందితే  ఎన్నడూ మునుపటిలా ఉండము. తర్వాతి ప్రోగ్రాంలో మరలా జన్మించడమనే అంశాన్ని గురించి చర్చించబోతున్నాము. దేవుడప్పుడు మనకు కొత్త ఆలోచనల్ని, కొత్త స్వభావాన్ని దయచేస్తాడు, కనుక ఈ వ్యక్తి మరలా పాత జీవితం లోకి వెళ్ళలేడు. దేవుడతనికి కొత్త మానసిక ప్రాధాన్యతల నిచ్చాడు. కృప ఇదే, అందుకే ఇది అద్భుతం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఈ కార్యక్రమాన్ని ముగిస్తున్నాం. కృపను విశ్వసించిన ఇద్దర్ని గూర్చి యేసు చెప్పాడు.

**డా. ఎర్విన్ లట్జర్. :** జాన్! లూకా సువార్తలో ఈ బలమైన కథ కనిపిస్తుంది (18:10). ఇద్దరూ దేవుని నమ్ముతున్నారు ఒకడు, దేవాలయంలోకి వెళ్ళిన తరువాత, "దేవా, నేను చోరులు, వ్యభిచారులును ఇన మనుష్యులవలె ఉండనందుకు నీకు వందనములు. వారానికి రెండు సార్లు ఉపవాసం చేస్తున్నానన్నాడు". దేవునికి స్తుతుల నర్పించాడు. క్రుపను విశ్వసించాడు. దేవుని శక్తిని పొంది ఈ సత్కార్యాలను చేయగలనని నమ్ముతున్నాడు.

ఇక్కడ మరొక వ్యక్తి యున్నాడు. సుంకరి, దేవునివైపు చూచుటకైనా ధైర్యం లేనివాడు. ఆకాశం వైపు కన్నులెత్త లేదని వాక్యం చెబుతున్నది. రొమ్ము కొట్టుకొనుచు పాపినైన నన్ను కరుణించమని ప్రార్థించాడు. అతనికంటే, యితడు నీతిమంతునిగా తీర్చబడి ఇంటికి వెళ్ళాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇది అద్భుతం, ఇక్కడ కృపను నమ్మిన ఇద్దరు వ్యక్తులలో, ఒకడు తప్పుగా నమ్మినందున నీతిమంతునిగా తీర్చబడలేదు.

డా. ఎర్విన్ లట్జేర్. :  ఒకడు కృపతో మరిన్ని సత్కార్యాలను చేయవచ్చునన్నాడు; మరొకడు దానికంటే మరింత ఉన్నతమైన కృపయందు విశ్వాసముంచాడు. నెలకు కూలిన వ్యక్తిని పైకిలేప గలిగిన కృప, ఏ ఆధారం లేని వ్యక్తికి లభించే కృప. ఈరోజు, ఈ కార్యక్రమాన్నిచూస్తూ వింటున్న వారిలో కొందరు, ఇలాంటి వ్యక్తులు తప్పక ఉంటారు. వారు నిజాయితీగా నమ్ముతున్నారు. నేను దీనిని సమర్పించలేను. అన్నిటినీ చెడగొట్టాను. ఇక నేను తప్పించుకో లేను. ఇతరుల జీవితాల్ని నాశనం చేశాను. తాము చేసిన ఘోరకృత్యాలను వివరిస్తూ జైలు ఖైదీలు నాకు తరచుగా జాబులు వ్రాస్తుంటారు. "నాకిక నిరీక్షణ లేదని" వారు తలపోస్తుంటారు. వారికీ నిరీక్షణ ఉన్నది, క్రమంగా చర్చికి వెళ్తూ తానూ మంచి వాడననుకుంటున్నాడు. వందనాలు, కృప వచ్చి వారికి సహాయాన్ని అందిస్తుంది. ఐతే మరో వ్యక్తికి కృప కేవలం సహాయకరం మాత్రమే కాక గొప్ప అద్భుతాన్ని ఇస్తుందని తెలుసు.

డా. జాన్ ఆంకర్ బర్గ్:    : ముగింపులో మీరు వీరి కొరకు ప్రార్థన చెయ్యాలి. ప్రియులారా! దీన్ని వింటుండగా, ఈయన చెబుతున్న ప్రసంగాంశంలోని శుభవార్తను మీరు గుర్తించారా? మీరంతో భక్తిగా జీవిస్తూ ఉండవచ్చు క్రమంగా చర్చుకు వేల్తుండవచ్చు. పరలోకం వెళ్తానా? అని తరచుగా సందేహం కలుగుతుండవచ్చు. మీరు స్వయంగా అనేక సత్కార్యాలు చేస్తూ, దేవుడు వాటికి మరి కొన్నిట్ని కలుపుతాడంటున్నారు. ఐతే కొద్ది ప్రమాణంలో నైనా మీరు సొంత సత్కార్యాలపై ఆధారపడి ఉన్నారు. అదే మీ సమస్య మీ సొంత కార్యాలపై ఆధారపడటం మానివేసి, దేవుడు క్రీస్తు ద్వారా సమస్తాన్ని ఇస్తాడని గ్రహించాలి. తండ్రి ఎదుట అంగీకార యోగ్యుల మయ్యేందుకు కావలసిన దంతా క్రీస్తు చేశాడు.

అంతే కాకుండా, దేవుడు మిమ్మల్ని గురించి పట్టిచుకోడని తలంచే ప్రజలలో మీరూ ఉన్నారేమో. చూడండి, ఆయన మిమ్మలనేంతో ప్రేమిస్తున్నాడని గ్రహించండి. ఆయన సమస్తాన్నీ మీకు ఇస్తాడు- క్షమాపణ, ఆయనతో

ప్రేమ సంబంధం- మీనమ్మకాన్నీ రోజు యేసు క్రీస్తు పైకి బదిలీ చేస్తే చాలు. ఆపని నిప్పుడే చేయగలరా? అలాగైతే Erwin, ఈ ప్రజలు దేవుని సన్నిధిలోకి, పరలోకంలోకి వెళ్లేందుకు పాప క్షమాపనను అందుకునేందుకు, క్రీస్తు వారికొరకు చేసిన పనిని విశ్వసించి ఆయన యందు మాత్రమే వారు నమ్మక ముంచేందుకు సహాయపడే విధంగా ఈ ప్రజల నందరినీ ప్రార్థనలో నడిపించాలని కోరుతున్నాను.

డా. ఎర్విస్ లట్జేర్. : అలాగే, ప్రార్థిద్దాం. మా తండ్రీ! యేసు నందు అద్భుత క్రియ కొరకు వందనములు. ఆయన ఘోర పాపులను రక్షిస్తున్నందుకు నీకు వందనములు. తండ్రీ, ఈ ప్రోగ్రాం చూస్తూ వింటున్న ప్రజలందరి కొరకు ప్రార్థిస్తున్నాము. వారు ఈవిధంగా ప్రార్థించెలా క్రుపను దయచేయమని వేడుకుంటున్నాము. ఓ దేవా! నేను పాపినని గుర్తించాను. నేను దుర్మార్గుడనని గుర్తించాను. ఆ పాట కూడా నావంటి ఘోర పాపి, అంటున్నది. ఐతే, నే నీక్షణంలో క్రీస్తు నంగీకరించాను. ఆయన క్రుపను నమ్మాను. నా స్వనీతి కర్యాల పైననూ, నా శక్తి పైననూ నమ్మకాన్ని వదిలేసి, నన్ను రక్షించ గల, నా పాపాన్ని మోయగల సామర్థ్యమున్న యేసు క్రీస్తుపై విశ్వాసాన్ని నిలుపుతున్నాను. ఆయనను అంగీకరించి, "తన్ను ఎందరంగీకరించిరో వారికందరికీ, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను" అనే వాగ్దానాన్ని విశావసిస్తున్నాను (యోహాను 1:12) ఈ ప్రజలలో నమ్మకాన్ని నింపండి. విశ్వాసంపై నమ్మకం, యేసు నామమున ప్రార్థిస్తున్నాం. ఆమెస్!

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: J Ashow.org**